వి. యము నెం. 73 :                37

రి.క. నెం. 105/87/హెచ్2,

విషయము :- చినముషిడి వాడ గ్రామం సర్వే నెం.49/పార్టు, 54/పార్టు మరియు 55/పార్టులో శ్రీ ఆర్. సుందర నాయుడు మరియు తదితరులు పెట్టుకున్న లేఅవుట్ ధరఖాస్తు ఆమోదము గురించి .

---

చినముషిడి వాడ గ్రామ పంచాయితీ, సర్పంచ్ వారు తమ లేఖ తే/27-12-1986దిలో సర్వే నెం.49/పార్టు, 54/పార్టు మరియు 55/పార్టు చినముషిడివాడ గ్రామంలో నున్న ఎ.7-60 లకు శ్రీ ఆర్. సుందర నాయుడు మరియు తదితరులు పెట్టుకున్న లేఅవుట్ ధరఖాస్తును నగరాభివృద్ధి సంస్థ ఆమోదము కొరకు పంపియున్నారు.

నగరాభివృద్ధి సంస్థ తన తీర్మానం నెం.193, తే/24-2-1987దిలో శ్రీ ఆళ్ళ రామచంద్రరావు శాసనసభ్యులు మరియు నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు వారు ఈ లేఅవుట్‌ను పరిశీలించిన తదుపరి బోర్డునకు పెట్టునట్లు తీర్మానించిరి.

ఆ ప్రకారము శ్రీ ఆళ్ళ రామచంద్ర రావు శాసన సభ్యులు ఈ లేఅవుట్‌ను తే/8-6-87దిన పరిశీలించి వారి లేఖ తే/8-6-87దిన ~~పరిశీలించి వారి లేఖ తే/8-6-87దిలో~~ వారి సమ్మతిని లేఅవుట్ విడుదల చేయుటకు తెలిపిరి. నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఈ లేఅవుట్‌ను తే/20-6-87దిన పరిశీలించి ప్రతిపాదిత లేఅవుట్‌లో చేయవలసిన మార్పులను సూచించెను.

దాని ప్రకారము ప్రతిపాదిత లేఅవుట్ సర్వే నెం.49/పార్టు, 54/పార్టు మరియు 55/పార్టులలో చేసిన మార్పులు ఈ క్రింద చెప్పిన విధముగా నున్నవి.

1. ప్రతిపాదించిన 30 అడుగుల రోడ్డులో 18 అడుగుల వెడల్పు రోడ్డు సర్వే నెం.54/8, 9/పార్టు మరియు 11/పార్టులో వచ్చునట్లు చూపించిరి.
2. మిగతా 12 అడుగుల వెడల్పు రోడ్డును సర్వే నెం.54/పార్టు, 49/పార్టు మరియు 55/పార్టులో వచ్చునట్లును చూపించిరి.
3. ఈ 30 అడుగుల రోడ్డు ఉత్తర దిక్కున ఉన్న 40 అడుగుల రోడ్డును తిన్నగా కలిసినట్లు [illegible] చూపించిరి.
4. ఉత్తర దిక్కున ఉన్న 40 అడుగుల రోడ్డు ప్రక్కగా త్రిభుజాకార భూమిని పార్కుగా చూపించిరి.

ఈ మార్పు చేసిన ప్రతిపాదిత లేఅవుట్‌లో భూ వినియోగము ఈ క్రింద చెప్పిన విధముగా నున్నవి.

| | | | |
|---|---|---|---|
| లేఅవుట్ విస్తీర్ణం | : | ఎ.7-60 | |
| ప్లాట్లు కోసం కేటాయించిన స్థలం | : | ఎ. 4-48 | - 58-90 శాతం |
| రోడ్లు కోసం కేటాయించిన స్థలం | : | ఎ. 2-52 | - 33-10 శాతం |
| పార్కులు కోసం కేటాయించిన స్థలం | : | ఎ. 0-60 | - 8-00 శాతం |
| | : | ఎ. 7-60 | 100 శాతం |

ప్లాట్ల కొలతలు - 40 ఇంటు 60 - 22
35 ఇంటు 55 - 48
30 ఇంటు 50 - 29
35 ఇంటు 66 - 10
- 109

ఈ మార్పు చేసిన ప్రతిపాదిత లేఔ లేఅవుట్ ప్లానును సెక్టోరల్ ప్లానును నగరాభివృద్ధి

73

73 మార్గదర్శక సూత్రముల పరిధిలో యున్న యెడల లేఔట్‌ను ఆమోదించవలసినదిగా ఉపాధ్యక్షుల వారిని నియామకము చేయుచూ తీర్మానించడమైనది.

[signature]
అధ్యక్షులు.